


నేటి దినపత్రిక

# సూర్య

www.suryatelugudaily.com



ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ

శుక్రవారం | 26 | జనవరి | 2024 | పేజీలు : 10




## మువ్వనెల వెలుగులు

హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 25, మేజర్ న్యూస్: గణతంత్ర వేడుకలకు ఉమ్మడి జిల్లా సిద్దమైంది. మూడు రంగుల జెండాలతో

మిగతా 2లో..



## ఓటు హక్కు శక్తివంతమైన ఆయుధంగా మలచుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 25,మేజర్ న్యూస్ (సూర్య): ఓటు హక్కు అనేది ప్రతి ఒక్కరూ శక్తివంతమైన ఆయుధంగా మలచుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు.గురువారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని వయోవృద్ధులు దివ్యాంగులు యువ

మిగతా 2లో..

## భక్తులకు చేరువ కాలేకపోతున్న మేడారం ఆదివాసి మ్యూజియం

- ప్రచార ఏర్పాటులో అధికారుల వైఫల్యం
- లక్షల్లో మేడారం వచ్చే భక్తుల్లో వందల సంఖ్యలోనే మ్యూజియం సందర్శన






ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 25 (మేజర్ న్యూస్): కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రముఖ పుణ్యక్షేత్రమైన మేడారంలో ఏర్పాటు చేసిన శ్రీ సమ్మక్క సారలమ్మ ఆదివాసి మ్యూజియం మేడారం తరలివచ్చే భక్తులకు చేరువ కాలేక పోతుంది. చాలామంది భక్తులకు మేడారంలో ఆదివాసి మ్యూజియం ఉన్న విషయమే తెలియకపోవడం గమనార్హం. ఆదివాసి జీవన శైలిని ప్రతిబింబించేలా, మేడారం సమ్మక్క సారలమ్మ జాతర విశిష్టతను తెలిపేలా ప్రభుత్వం మ్యూజియం ఏర్పాటు చేసిన అందుకు తగ్గట్టుగా ప్రచారం చేయడం లేదు. సమ్మక్క సారలమ్మ తలలో దర్శనతోపాటు ఆదివాసి మ్యూజియం సందర్శ

మిగతా 2లో..

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం




- ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఓటరు కార్డుతో ఆధార్ కార్డును అనుసంధానం చేసే ప్రక్రియ
- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

8 లో

## ఓటింగ్ శాతం పెంచడానికి అవగాహన కార్యక్రమాలు

వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




నర్సింంహులపేట జనవరి 25 సూర్య మేజర్ న్యూస్ ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం గురువారం మండలంలోని పెద్దనాగారం స్టేజి పరధి లో ఉన్న శ్రీ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరింది ఈరోజు పిల్లలే ఉపాధ్యాయులై తోటి పిల్లలకు చక్కగా విద్యాబోధన చేసారు. ఒక్కరోజు ఎడ్యుకేషన్ మినిష్టర్ గా బి , అఖిల,కలెక్టర్ గా నిహారిక, డీఈఓ గా హరికృష్ణ, యమ్ ఆర్ ఓ గా వర్షిత్, యమ్ ఈ ఓ గా ప్రవళిక, ఎంపీపీ గా షర్మిల గా పాలొగొన్నారు కార్యక్రమం లో ప్రిన్సిపాల్, బిక్షమయ్య, కారస్పాండెంట్ రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ




గణపురం, జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీని గురువారం ఘనంగా నిర్వహించారు. గణపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించగా ఈ కార్యక్రమంలో గణపురం తహసిల్దార్ మురళీధర్ రావు ఆధ్వర్యంలో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో గణపురం ఎస్ఐ మచ్చా సాంబమూర్తి అరే దేవేందర్ రహమత్ పాషా రెవిన్యూ సిబ్బందితోపాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## మువ్వనెల వెలుగులు

మొదటి పేజీ తరువాయి..

మురవ నుంది. శుక్రవారం రిపబ్లిక్ డే సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మువ్వన్నెల విద్యుద్దీపాలతో త్రివర్ణాలను తలపించేలా ముస్తాబు చేశారు. గురువారం రాత్రి కనిపించిన ఆ వెలుగు జిలుగుల తళుకులే ఇవి.



## భక్తులకు చేరువ కాలేకపోతున్న

# మేడారం ఆదివాసి మ్యూజియం

మొదటి పేజీ తరువాయి..

పట్ల ప్రచారం పెంచితే గిరిజన జీవనశైలి పై భక్తులకు మరింత అవగాహన కలిగే అవకాశం ఉంది. మేడారం గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు దర్పణం. గుడి, గోపురం లేకుండానే కొట్లాదిమంది భక్తులకు మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులు ఇలవేల్పులు. ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి మాగశుద్ధ పౌర్ణమి రోజు జరిగే మేడారం మహా జాతరకు దేశం నలుమూలల నుండి కోట్లాదిమంది భక్తులు మేడారం చేరుకొని మొక్కులు చెల్లించుకుంటారు. ఆసియా ఖండంలోనే గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన మేడారంలో అడుగడుగున ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబం అవుతుంటాయి. గిరిజనుల ఆచార వ్యవహార శైలి వారి జీవనశైలి నిత్యం వారు బ్రతికే జీవన విధానం ప్రతిబింబించేలా మేడారంలో సమ్మక్క సారలమ్మ ఆదివాసి మ్యూజియం పేరుతో కోట్లాది రూపాయలు వెచ్చించి అధికారులు మేడారంలో ఏర్పాటు చేశారు. మేడారం సమ్మక్క సారలమ్మ జీవిత చరిత్రను తెలియజేసేలా గిరిజన జీవనశైలిని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఈ ఆదివాసి మ్యూజియం చూపరులను విశేషంగా ఆకట్టుకోవడంతోపాటు గిరిజన జీవన శైలిపై పూర్తి అవగాహన కలిగేలా మ్యూజియం ఏర్పాటు చేయడం జరిగింది. అయితే మ్యూజియం ఉన్న విషయం పూర్తిస్థాయిలో ప్రచారం జరగకపోవడంతో మేడారం తరలి వచ్చే భక్తుల్లో తెలిసిన కొద్ది మంది మాత్రమే మ్యూజియం చూస్తూ తరించి పోతుంటారు. అయితే ఆదివాసి మ్యూజియం భక్తులకు అవగాహన కలిగేలా మరింత ప్రచారం కలిగిస్తే బాగుంటుందని భావన పలువురులో నెలకొంది. మేడారం పరిసర ప్రాంతాల్లో మేడారం ఆదివాసి మ్యూజియంపై విశేష ప్రచారం కలిగించాలని పలువురు కోరుకుంటున్నారు. దీనివల్ల ఆదాయం కూడా సమకూరే అవకాశం ఎంతైనా ఉంది. ఏది ఏమైనా ఆదివాసి జీవనశైలికి మేడారంలో ఏర్పాటుచేసిన శ్రీ సమ్మక్క సారలమ్మ ఆదివాసి మ్యూజియం ప్రతిబింబంగా ఉంది.







## ఓటు హక్కు శక్తివంతమైన ఆయుధంగా మలచుకోవాలి



మొదటి పేజీ తరువాయి..

ఓటర్లతో సమావేశం ఏర్పాటు చేస్తూ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ప్రజాస్వామ్యంలో అతిశక్తివంతమైన ఆయుధంగా వినియోగించుకోవాలని కోరారు.వయోవృద్ధులు, దివ్యాంగులకు ప్రభుత్వం ఓటు హక్కు వినియోగించు కునేందుకు సులభతరమైన మార్గాలను తీసుకుంటున్నట్లు తెలియజేశారు.గతంలో బలం ఉన్న వారిదే రాజ్యం గా ఉండేదని, స్వాతంత్ర్యానా అనంతరం 1950 జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని స్వేచ్ఛాయిత వాతావరణం లో నిర్వహించుకున్నట్లు తెలిపారు. ఎన్నికలను సజావుగా ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఓటర్ల జాబితా చేపట్టవలసి ఉందని అందుకు ఓటర్లు చైతన్యవంతం అవడంతో పాటు ఓటు హక్కు పొందుతూ వినియోగించు కోవాలన్నారు.ఓటు విశిష్టత పై నిర్వహించిన వ్యాసరచన వక్తృత్వం పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. 18 సంవత్సరములు నిండిన యువ ఓటర్లకు ఓటర్ గుర్తింపు( ఏపిక్ )కార్డులను అందజేశారు.నిష్పక్షపాతంగా ఉంటూ సుదీర్ఘ కాలంగా ప్రతి ఎన్నికలలో తమ ఓటు హక్కు వినియోగించుకుంటూ ఉన్న వృద్ధులను పూలదండలు వేసి శాలువా లతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య ఎలక్షన్ విభాగం అధికారులు పవన్ దివ్యాంగుల ఓటర్లు వయవృద్ధుల ఓటర్లు యువ ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ కోసం ఖాకీ వదిలి ఖద్దరు ధరిస్తా

## ఎస్పీ డుంగ్రోతు నాగరాజు

## కాంగ్రెస్ పార్టీ తరుపున టికెట్ కోసం ప్రయత్నాలు



మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి25,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజాసేవ కోసం ఖాకీ వదిలి ఖద్దరు ధరిస్తానని హైదరాబాద్ డిజిపి ఆఫీస్ ఎస్పీ డుంగ్రోతు నాగరాజు అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లాలో ఆయన పర్యటించారు. మొదట కురవి వీరభద్రస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కురవి నుండి వందలాది యువతతో బైక్ ర్యాలీ ద్వారామహబూబాబాద్ కు చేరుకొని మహబూబాబాద్ లోని అనాధ శరణాలయంలో అనాధ బాలబాలికలతో గడిపారు.అనాధ శరణాయలయం నిర్వాహకులు విజయ్ మహబూబాబాద్ డిఎస్పీ గా నాగరాజు విధులు నిర్వహించినప్పుడు చేసిన సాయం గుర్తుకు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా అనాధ శరణాలయం నిర్వాహకులు విజయ్ దంపతులతో ముచ్చటిస్తూ తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని, తనకు ఎప్పుడైనా ఫోన్ కాల్ ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు.ఈ సందర్భంగా పాత్రికేయులతో ముచ్చటిస్తూ.. మహబూబాబాద్ డిఎస్పీ గా విధులు నిర్వహించిన కాలంలో మహబూబాబాద్ ప్రజలతో తనకు విడదీయలేని అనుబంధం ఏర్పడిందని, ఇక్కడి ప్రజలు చాలా చైతన్యం కలవారని, గుడుంబా నిర్మూలనకు నడుం బిగించి గిరిజన కుటుంబాలను రక్షించడంలో తనకు ఇక్కడి ప్రజలు, మీడియా ఎంతగానో సహకరించారని, తనను డీఎస్పీగా చూడకుండా తమలో ఒకరిగా 'నాగరాజు దోస్త్' గా తనకు ప్రత్యేక స్థానాన్ని కల్పించారని తెలిపారు. కాగా ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇక ఖాకీ వదిలి మహబూబాబాద్ ప్రజల సేవ కోసం ఖద్దరు వేసి మానుకోట ప్రజలకు ఎంపీగా సేవలు అందించాలని యోచిస్తున్నట్లు నాగరాజు తన మనసులో మాటను తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తరుపున టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు, అదృష్టం బాగుంటే, తనకు టికెట్ నుండిమహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి పోటీలో నిలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఏప్రిల్ కే తాను రిటైర్ కావాల్సిందని, ప్రభుత్వం మరో మూడేళ్ల సర్వీస్ పెంచడంతో ఇంకా సర్వీస్ లో కొనసాగుతున్నానని, టికెట్ లభిస్తే పోలీస్ ఖాకీ యూనిఫామ్ తీసేసి మానుకోట ప్రజల కోసం ఖద్దరు వేసి ప్రజాసేవకు అంకితమ వుతానని తెలిపారు.అనంతరం దళిత హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆ సంస్థ వ్యవస్థాపకులు గొర్రె చిట్టిబాబు ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు కానుకగా అందించి ఎస్పీ నాగరాజుకు శుభాకాంక్షలు తెలుపుతూ సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్పీ నాగరాజు అభిమానులు, అనుచరులు మండ విక్రమ్ గౌడ్, మలిశెట్టి వేణు, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులూ జిలకర యాలాద్రి, శాంతన్ రామరాజు, సిహెచ్చి వ్యవస్థాపకులు గొర్రె చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో బెల్టుషాపులు తొలగించాలి

## జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్

ఎల్కతుర్తి (మేజర్ న్యూస్ సూర్య) జనవరి 25: కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ అవిష్కరణ లో జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఎల్కతుర్తి: గ్రామాల్లో విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన బెల్ట్ షాపులను వెంటనే తొలగించి గీత కార్మికుల ను ప్రోత్సహించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సంఘం క్యాలెండర్ ను హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం లో గౌడ సంఘం అధ్యక్షుడు గొడిశాల కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన కార్యక్రమం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా బెల్ట్ షాపులు ఎత్తేయాలని, ప్రకృతి ప్రసాదంగా దొరికే కల్లును ప్రోత్సహించాలని కోరారు. తాటిచెట్లు ఎక్కే కార్మికుల కు రక్షణ లేకుండా పోయిందని, వెంటనే కార్మికులకు సేఫ్టీ మోకులు అందించాలన్నారు. సమస్యల పరిష్కారానికి కార్మికులు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు సట్ల మల్లయ్య గౌడ్, అధ్యక్షుడు జనగాని లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి పంజాల చెరాలి గౌడ్, గౌరవ సలహాదారు పెరుమాండ్ల లచ్చయ్య గౌడ్, పంజాల ఉప్పలయ్య గౌడ్, కందాల మొగిలి గౌడ్ , కొత్తకొండ కుమారస్వామి గౌడ్, గొడిశాల రాజేష్ గౌడ్, గొడిశాల సుమన్ గౌడ్, గొడిశాల విక్రమ్ గౌడ్, శ్రీపతి భిక్షపతి గౌడ, శ్రీపతి కిషన్ గౌడ్, సమ్మయ్య, బుర్ర అనిల్, కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం

దేవరుప్పుల జనవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా ప్రాంగణంలో తహసీల్దార్ హుస్సేన్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ఓటర్ల దినోత్సవ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.






ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం మాట్లాడుతూ ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం పరుచుకోవాలని 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు కామారెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్ జీ శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ బాలయేసు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు వివిధ పాఠశాలల సిబ్బంది రెవెన్యూ శాఖ సిబ్బంది విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సుద్ధ ముక్క పై రిపబ్లిక్ డే చిత్రాలు...!

## సిద్ధార్థ ఉపాధ్యాయురాలు సంధ్య ప్రతిభ





చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హై స్కూల్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కాచవరపు సంధ్య సుద్దముక్క పై రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని పలు చిత్రాలను చిత్రీకరించి తన ప్రతిభను చాటింది.సుద్ధ ముక్క పై 75 వ రిపబ్లిక్ డే వేడుకలకు స్వాగతం పలుకుతూ వీర జవాన్ తో పాటు త్రివర్ణ పతాకం, శాంతికి ప్రతిరూపమైన పావురంను చిత్రీకరించి పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆమె ను పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పలువురు అభినందించారు.

# మీ తలరాతలు మార్చేందుకు ఓటు హక్కు కీలకం

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

## పాలకుర్తి లో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

## పాలకుర్తి తహసీల్దార్ వెంకటేశం

పాలకుర్తి, జనవరి 25 (మేజర్ న్యూస్ సూర్య ):ప్రజాస్వామ్యంలో మీ తలరాతలు మార్చేందుకు ఓటు హక్కు కీలకమైనదని పాలకుర్తి తహసీల్దార్ వెంకటేశం అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 25 న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పాలకుర్తి పట్టణ కేంద్రంలో ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుపై విద్యార్థులతో మానవ హారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల అర్హత కల్గిన వారు ఓటు హక్కును నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగి పోకుండా నిజాయితీగా ఓటు హక్కును






వినియోగించుకోని ప్రజాస్వామ్యంలో గౌరవంగా బతకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి రెండవ ఎస్ఐ లింగారెడ్డి, ఆర్ఐ రాకేష్, శరత్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## మొక్కులు నెరవేర్చిన కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు

నర్సంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ (సూర్య ): ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల ముందు రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని,అలాగే నర్సంపేటలో ఎమ్మెల్యేగా దొంతి మాధవ రెడ్డి గెలవాలని మండలంలోని ముగ్దుంపురం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకులు కోరుకున్నారని,ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో, నర్సంపేట లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో గ్రామం లోని గ్రామదేవతలైన బొడ్రాయి, కనకదుర్గమ్మ, పెద్దమ్మతల్లి, పోచమ్మ తల్లి, బీరన్న దేవతమూర్తులకు కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ, మహిళా నాయకులు పట్టు వస్త్రాలు , పసుపు కుంకుమలు గాజులు , పూలతో దేవతలను అలంకరించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చీకటి స్వరూప ఓదెలు గౌడ్, వార్డు సభ్యులు వెలదండి భారతి మధు, కోల మధులత, నాంపల్లి రజిత, కుండె విజయ,కోల అనసూర్య, కోల మౌనిక, మామిడాల రమ, పంతంగి రమ, బైరగోని వెంకటలక్ష్మి, తాడేం సరోజన, అల్లి కల్పన, కోల వసంత, పైడిపల్లి బావని, కొల సమ్మక్క,ఇస్లావతు అమృత, ఇస్లావత్ రమ, ఇస్లావత్ నారమ్మ పాల్గొన్నారు.

## దివ్యాంగురాలి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**దాడి చేసిన అన్న, వదినలను వెంటనే అరెస్ట్ చేయాలి**

**వికలాంగుల-జేఏసీ రాష్ట్ర నాయకులు పల్లకొండ కుమారస్వామి, నల్లెల రాజయ్య డిమాండ్**



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఆస్తికోసం దివ్యాంగురాలి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి సొంత చెల్లెపై దాడి చేసిన అన్న, వదినలను వెంటనే అరెస్ట్ చేయాలని వికలాంగుల-జేఏసీ రాష్ట్ర నాయకులు పల్లకొండ కుమారస్వామి, నల్లెల రాజయ్యలు డిమాండ్ చేశారు. గురువారంచెన్నారావుపేట మండల కేంద్రంలో వికలాంగుల-జేఏసీ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత రెండు రోజుల క్రితం ములుగు జిల్లాలోని వెంకటాపురం (రామప్ప)లక్ష్మిందేవి పేటకు చెందిన దివ్యాంగురాలిపై ఆస్తి కోసం అమానుషంగా గొడ్డలితో నరికి చంపెందుకు ప్రయత్నించిన తన తొడబుట్టిన అన్న సహకరించిన వదినలపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.వికలాంగుల హక్కుల చట్టం-2016 ప్రకారం నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి తక్షణమే వారిద్దరిని అరెస్ట్ చేయాలని వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగేప్రతి జిల్లాలో ఆయా కలెక్టర్లు గ్రామ స్థాయి నుండి మొదలుకొని జిల్లా స్థాయి వరకు గ్రామ, మండల, జిల్లా సభల్లో ప్రత్యేకంగా వికలాంగుల హక్కుల చట్టం-2016 పై అవగాహన కల్పించే విధంగా సమావేశాలు, సభలు నిర్వహిస్తూ గోడ పత్రికలను ప్రచురించి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వా రా విస్తృత ప్రచారం చేపట్టి వికలాంగుల సమాజానికి రక్షణకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ అసద్, ఆకులపెల్లి ఉప్పలయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# జనం లేక వెలవెలపోతున్న గ్రామ సభ



**లక్ష్మీనారాయణ పురం గ్రామంలో హాజరు కానీ వార్డు సభ్యులు**

**ప్రజలను సమన్వయ పర్చడంలో పంచాయతీ కార్యదర్శి శిరీష విఫలం**

**అవినితి భాగోతం బయట పడుతుందని తూతూ మంత్రంగా సభ అంటూ ప్రజల గుసగుసలు**

**సర్పంచ్‌లకు ఇది చివరి గ్రామ సభ..?!**

పాలకుర్తి, జనవరి 25 (మేజర్ న్యూస్ సూర్య): ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు జవాబుదారీతనం ఉండేందుకు ఉద్దేశించిన గ్రామ సభ అధికారులు, జనం లేక వెలవెల పోయింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాల్సిన గ్రామ సభను గురువారం పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామ పంచాయతీ ఆవరణంలో సర్పంచ్ మల్యాల సరిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ప్రజల నుండి స్పందన లేక పోవడంతో గ్రామ సభ తూతూమంత్రంగా సాగింది. గతంలో ప్రజల నుండి డ్రైనేజీ , మురికి కాల్వల నిర్వహణ,నీటి సరఫరాలపై పలు ఫిర్యాదులు అందాయని తెలుస్తుంది. వీటిపై ఇప్పటి వరకు స్పందన కరువైందని ప్రజలు వాపోతున్నారు.సుమారు 3 వేల జనాభా కలిగిన గ్రామంలో కనీసం 5 వందల మంది జనాభా తో గ్రామ సభ నిర్వహణజరగవల్సి ఉండగా ప్రజలను సమన్వయ పర్చడంతో పాటు గ్రామ పంచాయతీకి వచ్చిన ఆదాయం ఎంతో గ్రామ సభలో కార్యదర్శి ఆదాయ వ్యవహారాలను చదివి వినిపించడంలో పంచాయతీ కార్యదర్శి శిరీష విఫలమైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్ బోడిగే ప్రదీప్ గౌడ్, మినహా ప్రజా ప్రతినిధులైన ఎంపిటిసి, వార్డు సభ్యులెవరు హాజరుకాకపోవడంపై సభకు వచ్చిన ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. జరిగిన అవకతవకలు,అవినితి భాగోతం ఎక్కడ బయట పడుతుందోనని పాలక వర్గం లేకుండా తూతూ మంత్రంగా సభ నిర్వహించినట్లు ప్రజల్లో జోరుగా చర్చ సాగుతుంది. ఇకనైనా అధికారులు, ప్రజా ప్రతినిధుల వ్యవహారశైలిలో మార్పు రానిది ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వృథా ప్రయాసగా ప్రజలు పేర్కొంటున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మల్యాల సరిత మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి అన్నది ప్రజల సహకారం అందినప్పుడే సాధ్యమవుతుందని అన్నారు.సర్పంచ్ లకు ఇదే చివరి గ్రామ సభ కావడం విశేషం..!ఈ సమావేశానికి ఉపాధి హామీ ఫీల్ అసిస్టెంట్ బోడిగే కాటంరాజు, మహిళ సంఘాల సిఏ చీటూరి యాదగిరి, అంగన్ వాడీ కార్యకర్తలు గడపురం భాగ్యలక్ష్మి,గిలకత్తుల జ్యోతి, ఆశ వర్కర్లు చీటూరి ఎలేంద్ర, లొడ్డంగి కల్పన, గ్రామస్తులు మల్యాల పర్శ రాములు, మజ్జిగ కొంరయ్య, శ్రీశైలం, తూటి ఉపేందర్, బండిపెల్లి మనోహర్, బండిపెల్లి రమేష్, బక్క గట్టయ్య, బర్మ రాములు, కట్ల నారాయణ, పోగు రుషేద్రం, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును

# ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలి

### తాసిల్దార్ అశోక్ కుమార్

గూడూరు జనవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): మన రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ అశోక్ కుమార్ అన్నారు 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ప్రధాన రహదారి అంబేద్కర్ సెంటర్ వరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర బిక్షపతి ఆధ్వర్యంలో విద్యార్థులచే జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ నిర్వహించారు . రహదారిపై విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ఓటర్ల దినోత్సవ ఓటరు ప్రతిజ్ఞ చేశారు ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తాసిల్దార్ అశోక్ కుమార్ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో సీనియర్ ఓటర్ గడిల ఉప్పలయ్య, గుగులోత్ హచ్చి, మెరుగు లక్ష్మి, మెరుగు రవీందర్ గౌడ్ జూనియర్ ఓటర్ వంశీ లను శాలువాల తో సత్కరించారు తాసిల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం పరుచుకోవాలని 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. పాఠశాలలో ఓటరు హక్కు ప్రాధాన్యత సందర్భంగా విద్యార్థులచే ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీ ను వీక్షించారు,ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రోజా రాణి, ఆర్ఐ మల్లయ్య, కార్యదర్శి భీమా నాయక్, జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు





## మండల ప్రజా పరిషత్ ఉత్తర మండల, పాఠశాలకు

### 45 వేల విలువ చేసే కంప్యూటర్ ప్రింటర్, ఫ్యాన్లు బహుకరణ



ఏటూరునాగారం, జనవరి 25(మేజర్ న్యూస్ సూర్య): ఏటూర్ నాగారం ఉత్తర మండల, ప్రాథమిక పాఠశాలకు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా, రాచర్ల శ్రీకాంత్, సత్యనారాయణ మాధవి దంపతులు రాయపర్తి గ్రామం, నడికుడ మండలం, హన్మకొండ జిల్లా వాస్తవ్యులు 45 వేల, రూపాయల విలువ చేసే కంప్యూటర్, ప్రింటర్, మూడు స్టాండ్ ఫ్యాన్స్ గురువారం బహుకరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గత సంవత్సరం రాయపర్తి, నడి కుడ పాఠశాలలకు సౌండ్ సిస్టం, కంప్యూటర్ బహుకరించామని రాబోయే 10 సంవత్సరాలు, కూడా అన్నీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పనలో, భాగం పంచుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని అన్నారు. ఈ విధంగా సహాయం చేయడం చాలా గొప్ప విషయమని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని ఇతరులు ముందుకు రావాలని, ప్రధానోపాధ్యాయులు వాంకుడోత్ రాజు విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఈసం రామ్మూర్తి మండల విద్యాధికారి అనంతుల సురేందర్ ,ఏ ఎం వో . బద్దం సుదర్శన్ రెడ్డి ,జిల్లా కోఆర్డినేటర్ సాంబయ్య , కాంప్లెక్స్ హెచ్ఎం సాంబశివరావు ,మండల నోడల్ ఆఫీసర్ మల్లయ్య, ఉపసర్పంచ్ అరుణ, ఎస్ ఎం సి చైర్మన్ రాజేష్ ,వైస్ చైర్మన్ హిమబిందు, తో పాటు ఉపాధ్యాయులు అంబరికాని జయమ్మ , వాంకుడోత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.






## గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్

భూపాలపల్లి టౌన్ జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య:జాతీయ ఓటర్ల దినోత్సవం 2024 సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చేతుల మీదుగా భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా కు అవార్డును ప్రదానం చేశారు. గురువారం కూకట్పల్లి-హైదరాబాద్లోని జే ఎన్ టి యు లోని జేఎన్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానం చేశారు జిల్లాలో శాసన సభ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించినందుకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా, కు ఈ అవార్డు దక్కింది ఎన్నికల సంఘం ఆధికారులు అభినందనలు తెలిపారు.

## కుష్టు వ్యాధి రహిత సమాజానికి కృషి చేయాలి



దేవరుప్పుల జనవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలని 2027 వరకు పూర్తిగా నిర్మూలించాలని కుష్టు వ్యాధి నిర్మూలన విభాగం రాష్ట్ర బృందం సభ్యులు డిపిఎంవో వెంకటేశ్వర చారి, సురేందర్ అన్నారు. గురువారం దేవరుప్పుల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మండలంలో నమోదైన కేసుల వివరాలను ఆరా తీశారు. రికార్డులను పరిశీలించి రోగులకు అందిస్తున్న సేవల గురించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్. రవితేజ ను అడిగి తెలుసుకున్నారు. కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి ఎండిటీ చికిత్స అందించినచో పూర్తిగా నిర్మూలించవచ్చని ఆస్పత్రి సిబ్బంది ఏఎన్ఎం లు ఆశ వర్కర్లకు అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధి నియంత్రణకై ప్రభుత్వం అన్ని రకాల చర్యలను చేపడుతుందన్నారు. వ్యాధిగ్రహస్తులను సకాలంలో గుర్తించి వైద్య సిబ్బంది సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిపిఎంవో దేవిక పరుశురాం నోడల్ పర్సన్ భాగ్యమ్మ సూపర్వైజర్ సంపూర్ణ ఎం ఎల్ హెచ్ పి వైద్యులు ఎఎన్ఎమ్ లు వసంత హెల్త్ అసిస్టెంట్లు రాజశేఖర్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం




తాడ్వాయి జనవరి 25 మెజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రాంపాక అవిలయ్య అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.కళాశాల ప్రాంగణం నుండి ర్యాలీగా వెళ్లి నినాదాలతో గ్రామస్తులను ఓటు గురించి చైతన్య పరుస్తూ కళాశాలకు చేరుకొని ఓటరు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలనీ,ప్రతి ఓటరు కూడా విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొమ్మాల సంధ్య, లైబ్రేరియన్ రాములు నాయక్, స్టాఫ్ సెక్రెటరీ భిక్షం,కిషన్,శ్వేత, రాజ్ కుమార్, రాజు, అశోక్, శ్రీలత హరికృష్ణ దివ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల ఐక్యతకు ప్రతీక కేజికెఎస్ క్యాలెండర్

### మోడెం వెంకటేశ్వర్లు గౌడ్



కేసముద్రం, జనవరి 25, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలోని కల్లు గీత కార్మికుల ఐక్యతకు ప్రతీక కేజీకేఎస్ 2024 క్యాలెండర్ అని కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, మండల ప్రధాన కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. గురువారం కల్వల గ్రామంలో గౌడ సొసైటీ అధ్యక్షుడు ఓరుగంటి వెంకన్న గౌడ్, సొసైటీ సభ్యులతో కలిసి కేజీకేఎస్ 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కేజీ కేఎస్ 2024 క్యాలెండర్ తయారీకి సహకరించిన కల్లు గీత కార్మిక కుటుంబ సభ్యులను, కేజీ కేఎస్ మండల, జిల్లా, రాష్ట్ర కమిటీ నాయకులు, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఐక్యతను కొనసాగించి కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం అందించాల్సిన పథకాలను సాధించుకుంటామని తెలిపారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్వల గ్రామ కౌండిన్య సంక్షేమ సంఘం అధ్యక్షుడు చింతనూరి చిన్న వెంకన్న, కల్లు గీత కార్మికులు ఓరుగంటి కృష్ణమూర్తి, డోనికెని వీరస్వామి,కదిర యాకన్న, మడత గుట్టయ్య, పొడేటి దినేష్, నలమాస శ్రీనివాస్, వేముల విష్ణు, చింతనూరి రాజయ్య, చిర్రగాని నారాయణ, చిర్రగాని బిక్షం, చీకటి రాజయ్య, మాచర్ల గణేష్, పెదగాని సమ్మయ్య పాల్గొన్నారు.

## మారగాని కృష్ణ సహకారంతో అన్నదానం



కేసముద్రం,జనవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం ఉప్పరపల్లి జడ్పీ హైస్కూల్లో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హంగర్ రిలీఫ్ ప్రోగ్రాంలో భాగంగా పాస్ట్ ప్రెసిడెంట్ మారగాని కృష్ణ సహకారం తో ఆయన తండ్రి మారగాని అప్పయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు బెజ్జం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 25 రోజులుగా ప్రతిరోజు అన్నదానం చేస్తున్నామని తెలిపారు.హంగర్ రిలీఫ్ ప్రోగ్రాంకు సహకరిస్తున్న దాతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఉప్పరపల్లి హైస్కూల్ హెచ్ఎంవిజయ సుశీల మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు చాలా కార్యక్రమాలలో వారి సేవలు ఉంటున్నా యని, అందులో భాగంగా హంగర్ రిలీఫ్ ప్రోగ్రాం మా స్కూల్ పిల్లల మధ్యన నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ బెజ్జం ప్రేమ్ కుమార్, హెడ్మాస్టర్ ఎం.విజయసుశీల, మారగాని రాంబాయి, మారగాని శ్రీధర్, వ్యవ స్థాపక అధ్యక్షులు డాక్టర్ కె. చంద్రశేఖర్,ఫాస్ట్ ట్రెజరర్ చింత కరుణా కర్, పీఈటీ కొప్పుల శంకర్, ఆర్.కోటేశ్వర్ రావు, స్వర్ణలత, యా కాంబరం, కృష్ణమోహన్, రవీందర్, దురేష్, మడిపెద్ది వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలి

### జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్



కేసముద్రం, జనవరి 25, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖల ఆధ్వర్యంలో రేషన్ వ్యవస్థను పటిష్టపరచడా నికి భారత ఆహార సంస్థ (ఎఫ్ సీ ఐ) రైస్ మిల్లర్లను భాగస్వామ్యం చేస్తూ అమలుచేస్తున్న (సీఎంఆర్) కస్టమ్ మిల్ రైస్ నిబంధనలు పాటించని రైస్ మిల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు.గురువారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ కేసముద్రం మండలంలోని రైస్ మిల్లులలో 2022-23 (ఖరీఫ్) రబీ సీజన్లలో (సీ ఎం ఆర్) కస్టమ్ మిల్ రైస్ ద్వారా కేటాయింపులు జరిగిన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,భారత ఆహార సంస్థ నిబంధనలు అతిక్రమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గడువు వరకు కూడా సీఎంఆర్ పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రైస్ మిల్ యాజమాన్యాలపై విచారణ జరిపించాలని, ఈ విషయమై బుధవారం జిల్లా కేంద్రంలోని ఐ డి ఓ సి లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా కేసముద్రం మండలంలో ఉన్నటువంటి రైస్ మిల్లుల నిర్వహణ,స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ, దాన్యం నిల్వలపై విచారణ జరిపించి ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి న రైస్ మిల్ యాజమా న్యాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని ఆయన కోరారు. అదే విధంగా గతంలో సీ ఎం ఆర్ ఇవ్వని రైస్ మిల్ యాజమాన్యాలకు ప్రస్తుతం అధికారులు మళ్లీ సీఎంఆర్ ను ఏ నిబంధనల ప్రకారం అలాట్ చేశారు.. ? వంటి అంశాలపై అధికారులు పారదర్శకంగా విచారణ జరపాలని,సీఎంఆర్ ఇవ్వని మిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టాలని,పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులను విష్ణువర్ధన్ కోరారు. అంతేకాకుండా ప్రజా పౌరసరఫరాల శాఖ ద్వారా రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న పిడిఎస్ బియ్యం నాణ్యత పై క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని పానుగంటి విష్ణువర్ధన్ కోరారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తోటి జర్నలిస్టుకు, జర్నలిస్టుల ఆర్థిక సహాయం



ఏటూరునాగారం, జనవరి 25(మేజర్ న్యూస్ సూర్య): ఏటూరునాగారం మండలం లోని,రామన్నగూడెం గ్రామానికి చెందిన, నిజం న్యూస్ జర్నలిస్టు ఇస్లావత్ శివలింగ ప్రసాద్ యొక్క, తండ్రి వెంకటయ్య కొద్ది రోజుల క్రితం మరణించగా, ఈ విషయం తెలుసుకున్న మండల కేంద్రంలోని జర్నలిస్టులు,అందరి సహకారం తో 10 వేల రూపాయలను, సేకరించి గురువారం, దశదిన కర్మల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం గా అందచేశారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్ పాషా మాట్లాడుతూ, కుటుంబానికి ఏళ్ల వేళలా అండగా ఉంటామని, ధైర్యం చెప్పారు.అనంతరం నివాళులు అర్పించి, ప్రెస్ క్లబ్ తరపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బొడ.సత్యం, కార్యదర్శి అలువాల. శ్రీనివాస్, కోశాధికారి, కుదురుపాక రాజేష్, సీనియర్ పాత్రికేయులు లాలయ్య, వెంకన్న, ప్రభాకర్, గోపి,జూపాక .కృష్ణ,వసంత రమేష్, గోపి,గంగాధర్, సాయి,సురేష్,రమేష్,శ్రీనివాస్, దామోదర్,రవి,శేఖర్,తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## భాషా పండిట్ల వ్యవస్థను రద్దు చేయాలి



భూపాలపల్లి రూరల్ జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య: భాష పండిట్ల వ్యవస్థను రద్దు చేయాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దిల్షాద్, వేణు లు గురువారం డిమాండ్ చేశారు. ఆల్ పెన్షనర్స్ అండ్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ను శాలువాతో సన్మానించిన అనంతరం, మాట్లాడుతూ, దశాబ్దాల కాలంగా భాషా పండితులు నియమించబడిన హోదాలోనే పదవి విరమణ పొందడం శోచనీయమన్నారు ఉన్నత పాఠశాలలో ఉన్నత తరగతులు బోధిస్తూ రోజుకు కేవలం ఐదు రూపా యల రెమ్యూనరేషన్ తో₹ పనిచేస్తూ భాషా పండితులు మేదో శ్రమ దోపిడీ గురవుతున్నారన్నారు .ఈ విధానం పోవాలంటే ఆర్డినెన్స్ తెచ్చి 110 జీవోను అమలు చేయాలని.లేని పక్షంలో పండిట్ల వ్యవస్థను రద్దుచేసి భాషా పండితులందరినీ స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు విజ్ఞప్తి చేశారు మీ .ఈ కార్యక్రమంలో అశోక్ శివకుమార్ భార్గవ్ రమేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో స్వచ్ఛ భారత్



మహాదేవపూర్ జనవరి 25. మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డి .రమేష్ ఆధ్వర్యంల లోస్వచ్ఛ భారత్ చేపట్టారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని కళాశాల విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపక బృందం కళాశాల అవరణ లో ఉన్న పిచ్చి మొక్కలు చెత్త చెదారం ప్లాస్టిక్ వస్తువులను తొలిగించి కళాశాల అవరణ మైదనాన్ని శుభ్ర పరిచారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రపల్కల ప్రసాద్ అధ్యాపకులు సమ్మయ్య,సదాశివ్, సంధ్య, శ్వేత,నాగలక్ష్మి,శైలజ పోచయ్య, పిన్నయ్య నాన్ టీచంగ్ స్టాఫ్ లక్ష్మణ్, రాజయ్య మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గన్నారు.




## ఓటు హక్కుపొందుతూ ప్రజలు చైతన్యవంతులు కావాలి

### ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి

### ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### తహసిల్దార్ రాజు

నెల్లికుదురు జనవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఒక్కరుఓటు హక్కుపొందుతూప్రజలు చైతన్యవంతులు కావా లనిఎంపీపీ ఎర్రబెల్లి మాధవి అన్నారు.గురువారంమండల కేంద్రంలో14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించు కొని భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తహసీల్దార్ కోడిచింతల రాజు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.తహసిల్దార్ కార్యాలయం నుండిఅం బేద్కర్ చౌరస్తా వరకు ఓటర్ల దినోత్సవ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరంతాహసిల్దార్ తో కలిసిఎంపీపీ మాట్లాడుతూ ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం పరుచుకోవాలని 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసు కోవాలని సూచించారు.విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి మానవహారంగానిలిచి ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ యాదగిరి రెడ్డి, ఎంపీడీవో శేషాద్రి, అగ్రికల్చర్ ఏవోనెలకుర్తి రవీందర్ రెడ్డి, ఎంపిఓబం డారి పార్థసారథి,కళాశాల ప్రిన్సిపాల్ ఆరిగకుంటిశ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ తరంగిణి,ఆర్ ఐ ఎండి అబ్దుల్ రహమాన్,తెలంగాణగెజిటెడ్ లెక్చరర్లఅసోసియేషన్ జనరల్ సెక్రెటరీకందికొండ బాబు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ ఈ ఓవెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులుకంచర్ల వెంకటేశ్వర్లు,ఏ ఈ ఓముజాహిద్దీన్,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు,గ్రామ కారోబార్ లు,విద్యార్థులు తదితరులు ఉన్నారు.




## యాదవ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన బయ్యారం ఎస్ఐ ఉపేందర్

### ఆవిష్కరణలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు యాదవ్



బయ్యారం డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో తెలంగాణ యాదవ మహాసభ బయ్యారం మండల అధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న ఆధ్వర్యంలో బయ్యారం ఎస్సు ఉపేందర్ చేతుల మీదుగా యాదవ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాలెండర్ యొక్క విశిష్టతను, మరియు యాదవ సంఘం సభ్యుల హక్కులను, సమస్యలను బయ్యారం ఎస్,ఐతో చర్చించి అనంతరం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ యాదవ మహాసభ బయ్యారం మండల అధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న యాదవ్, మహబూబాద్ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల దిలీప్ యాదవ్,బయ్యారం యూత్ అధ్యక్షులు జక్కుల సునీల్ యాదవ్,సారక శ్రీనివాస్ యాదవ్,అనిల్ యాదవ్ , రజిని యాదవ్ , శ్రీనివాస్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు..

## ఓటు హక్కును ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలి

### తహసీల్దార్ లక్ష్మి రాజయ్య




మహాదేవపూర్,జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు సద్వినియోగం చే సుకోవాలని మహాదేవ పూర్ తహసీల్దార్ లక్ష్మి రాజయ్య అన్నారు. గురువారం నాడు 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను నిర్వహిం చారు. తహసీ ల్దార్ కార్యాలయం నుండి జాతీయ ప్రధాన రహదారి పై శ్రీపాద విగ్రహం వరకు ర్యాలీ చేట్టారు.తహసీల్దార్ ఆధ్వర్యంలో శ్రీపాద విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి ఓటర్ల దినోత్సవ ఓటరు ప్రతిజ్ఞ చేశారు, అనంతరం ఓటు హక్కు పై అవగాహన కల్పించారు.18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో డి టి కృష్ణ, ఎంపీడీఓ రవీంద్రనాథ్, ఐసి డి ఎస్ ప్రాజెక్టు అధికారిని ఐత రాధికా రెడ్డి, ఐ కే పి సిబ్బంది. అంగన్వాడీ సూపర్వైజర్లు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర విద్యా, రక్షణ శాఖల మంత్రులచే ఉప్పరపల్లి విద్యార్థినికి సన్మానం

### రూ.10వేల బహుమానం అందుకున్న విద్యార్థిని కాసాని కీర్తి ప్రసన్న

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): వీర్ గాథా 3.0 కార్యక్రమంలో జాతీయ స్థాయి విన్నర్ గా నిలిచి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లచే మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని కాసాని కీర్తి ప్రసన్న న్యూఢిల్లీలో సన్మానం పొందింది. అలాగే రూ.10 వేల నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందుకుందని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ గురువారం తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థి కాసాని కీర్తి ప్రసన్న, గైడ్ టీచర్ కె. మాధవి పాల్గొన్నారు. జనవరి 26 వ తేదీన జరిగే రిపబ్లిక్ డే పరేడ్ లో కూడా వీరు ఆహ్వానితులుగా పాల్గొననున్నారని తెలిపారు.వీర్ గాథా 3.0 కార్యక్రమానికి జిల్లా రిసోర్స్ పర్సన్ గా ఉన్న పిన్నింటి బాలాజీ రావు కవితలను అప్ లోడ్ చేయడంలో సహకరించిన ఆమంచ రవికుమార్ లకు ప్రధానోపాధ్యాయురాలు జయ అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా కోటి ముప్పై ఏడు లక్షల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో వంద మందిని ఎంపిక చేశారన్నారు. తెలంగాణ నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కాగా అందులో ప్రభుత్వ పాఠశాల నుండి కీర్తి ప్రసన్న ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు.వీర్ గాథా కార్యక్రమంలో ఉప్పరపల్లి పాఠశాల నుండి ముగ్గురు




విద్యార్థులు పాల్గొన్నారని, ఒకరు సూపర్ హండ్రెడ్ కు ఎంపిక అయ్యారన్నారు.తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ కమీషనర్ దేవసేన,జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి, వీర్ గాథా 3.0 జిల్లా నోడల్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, జిల్లా సెక్టోరియల్ అధికారులు మాలోత్ సారయ్య, కొల్లూరి ఫ్లోరెన్స్ , వాడపల్లి సుధీర్ బాబు, సుభాష్, వీర్ గాథా వరంగల్ జిల్లా రిసోర్స్ పర్సన్ పిన్నింటి బాలాజీ రావు విద్యార్థి కీర్తి ప్రసన్న, గైడ్ టీచర్ కె. మాధవికి అభినందనలు తెలిపారు.

# హైదరాబాద్‌కు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

### జెండా ఊపి ప్రారంభించిన కట్కూరి దేవేందర్ రెడ్డి

పరకాల, జనవరి 25, సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి బూత్ లెవల్ అధ్యక్షుల సమావేశానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడు ఆర్టిసి బస్సులో హైదరాబాద్ కు తరలి వెళ్లారు. పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి






జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కట్కూరి దేవేందర్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, డిసిసి చేనేత సెల్ చైర్మన్ దాసరి బిక్షపతి , రాయపర్తి ఎంపిటిసి పర్నెం మల్లారెడ్డి, లక్ష్మీపురం ఎంపిటిసి పల్లెబోయిన శ్రీనివాస్, పరకాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ సుమన్ , మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, గాదె శంకరయ్య, ఇనగాల రమేష్, పరకాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, నాగారం గ్రామ ఉప సర్పంచ్ కోసరి రాజు, లక్ష్మీపురం గ్రామ ఉప సర్పంచ్ అముదాలపల్లి క్రాంతి, వివిధ గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బానోతు జాంబ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులుగా నియామకం



దేవరుప్పుల జనవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ధర్మ పురం గ్రామానికి చెందిన డాక్టర్ బానోతు జాంబ కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పని చేస్తున్నారు. గురువారం తెలంగాణ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బరిగెల నారాయణ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ బానోతు జాంబ ను నియమిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బానోతు జాంబ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం వారి సమస్యల కొరకు వారి అభివృద్ధి కొరకు ఎస్సీ ఎస్టీ విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హరిజన గిరిజనుల కోసము అంబేద్కర్ ఆనాడే ఆలోచించి సమాజంలో గౌరవంగా ఉన్నత స్థానంలో నిలవాలని ఆశించిన ఆ మహానుభావుని ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీల ఎదుగుదలకు నా వంతు తోడ్పడునందిస్తానని తెలిపారు. నా పట్ల విశ్వాసం ఉంచి నాకు జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టిన రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి గొంటి రవి ఉపాధ్యక్షులు కర్ణకర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి రాజేశ్ లకు నేను మనస్ఫూర్తిగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

## పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

### నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి

నర్సంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ (సూర్య): ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గతంలో ఓటు హక్కు కలిగి ఉన్న వారు కూడా మళ్ళీ కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని నర్సంపేట ఆర్డీవో కృష్ణ వేణి ఒక ప్రకటన లో కోరారు.గాడ్యుయేట్ ఓటర్ హక్కు నమోదు కు 06 ఫిబ్రవరి 2024 చివరి తేది అని అన్నారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో ఓటు నమోదు కు తేది 01.11.2020 వరకు డిగ్రి పూర్తి చేసిన వారు అర్హులు గా ప్రకటిస్తు షెడ్యూలు ను జారీ చేశారని,కావున నర్సంపేట డివిజనల్ లో అర్హులైన పట్టభద్రులు అందరు మీ మండల తహసిల్దార్ కార్యాలయములో ఫారం-18 పాటు డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్/ మార్కుల జాబితా, ఆధార్, ఓటర్ ఐడీ జిరాక్స్ ప్రతులు జతపరిచి రశీదు పొందాలని అన్నారు. గతములో ఓటర్ గా నమోదు చేసుకున్నవారు కూడా ఫారం-18 లో పట్టభద్రుల ఓటర్ గా నమోదు కు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ ఫారం-18 ధరకాస్తు ఆన్లైన్ (websitehttps://ceotserms2.telangana.gov.in/mlc/form18.aspx) ద్వారా చేసుకోవచ్చని ఆర్ డీ వో కృష్ణ వేణి తెలిపారు.

## జూనియర్ కళాశాలలో ఓటరు దినత్సవ వేడుకలు




మహాదేవపూర్, జనవరి 25. మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డి .రమేష్ ఆధ్వర్యంలో 14 వ జాతీయ ఓటరు దినత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ చంద్రపల్కల ప్రసాద్ మాట్లాడుతూ ఓటు హక్కు, ఓటు విలువ గురించి తెలుపుతూ దేశ అభివృద్ధి చెందటం యువత చేతుల్లోనే ఉందనిఅన్నారు.సరైన లక్షం తో యువత ముందుకు సాగాలని సూచించారు, ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సమ్మయ్య,సదాశివ్, సంధ్య, శ్వేత,,నాగలక్ష్మి,శైలజ పోచయ్య, పిన్నయ్య నాన్ టీచంగ్ స్టాఫ్ లక్ష్మణ్, రాజయ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గన్నారు.

## కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న పురస్కారం అభినందనీయం

### వరంగల్ జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఎడ్ల మురళి



చెన్నరావుపేట (సూర్య మేజర్ న్యూస్): బిహార్ మాజీ ముఖ్యమంత్రి, నాయిబ్రాహ్మణుల ముద్దుబిడ్డ, ఆదర్శప్రాయుడు కర్పూరి ఠాకూర్ కు భారతరత్న రావడం బలహీన వర్గాల సమాజానికే కాకుండా యావత్ భారతదేశానికి ఆనంద దాయకమని వరంగల్ జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల మురళి అన్నారు. ఈసందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక న్యాయం కోసం నిర్విరామంగా కృషిచేసిన గొప్ప మహా నాయకునిగా పేరుపొందిన మాజీ ముఖ్య మంత్రి కర్పూరి ఠాగూర్ శతజయంతి సందర్భంగా భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో గౌరవిం చడం ఆనంద దాయకమన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షులు సమ్మెట బిక్షపతి, గౌరవ అధ్యక్షులు ఎడ్ల మల్లయ్య, మండల కోశాధికారి ఎడ్ల కుమారస్వామి, కార్యదర్శి ఎడ్ల రమేష్, సహాయ కార్యదర్శి జంపాల శ్రీనివాస్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులను గౌరవించేవిదంగా ఆదేశాలు ఇవ్వాలి



మహాదేవపూర్ జనవరి 25, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్న ప్రజా ప్రతినిధులను గౌరవించేవిదంగా అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను మహాదేవపూర్ జడ్పీటీసీ గుడాల అరుణా శ్రీనివాస్ కోరారు, ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో శంకుస్థాపనలు. ప్రారంభోత్సవాలకు ఏ పార్టీ చెందిన ప్రజా ప్రతినిధులను గౌరవించే విదంగా వారికి ఆహ్వానాలు అందేవిదంగా చూడాలని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను గౌరవించకుండా అధికారులు తప్పు దోవ పట్టించారాని అన్నారు. ప్రస్తుతం మంత్రిగా శ్రీధర్ బాబు నిజాయితీ పరుడని ప్రతి ప్రజా ప్రతినిధిని గౌరవించే వ్యక్తని ప్రజా ప్రతినిధులను గౌరవించే విదంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని వారు జిల్లా కలెక్టర్ ని కోరారు.

## పెద్దపల్లి ఎంపీ టికెట్ మంచినీళ్ల దుర్గయ్యకు ఇవ్వాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ



మహాదేవపూర్. జనవరి 25. మేజర్ న్యూస్ సూర్య: పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడైన మంచినీళ్ల దుర్గయ్య కు కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ ఇవ్వాలని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ డిమాండ్ చేశారు,పెద్దపల్లి ఎంపీ టికెట్ కోసం చాలామంది ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో దళితులకు అండదండగ ఉంటూ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నారు. పార్టీ గడ్డు కాలంలో ఉన్న కూడా పార్టీ కోసం నిరంతరం కాంగ్రెస్ పార్టీ వీడ కుండా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించరని దళిత బిడ్డ అయిన మంచినీళ్ల దుర్గయ్య కు కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దళితులు దళిత సంఘాలు ఏకమై దుర్గయ్యా ను బారి మెజార్టీ తో గెలిపించుకోవడానికి కీలకపాత్ర పోషిస్తామని అన్నారు, కాంగ్రెస్ పార్టీ దుర్గయ్యని పరిగణలోకి తీసుకొని ఎంపీ టికెట్ ఇవ్వాలని వారు కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మంతెన రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ శాతం పెంచడానికి

# అవగాహన కార్యక్రమాలు

### వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

### సీనియర్ (సిటిజన్) ఓటర్లను సన్మానించిన కలెక్టర్

### ఓటరు ప్రతిజ్ఞ,ఫ్లాష్ మాబ్‌ల నిర్వహణ

వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): ఓటింగ్ శాతం పెంచడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం ( జనవరి 25)ను పురస్కరించుకుని వరంగల్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఐ ఎం ఎ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిధి గా హాజరై సీనియర్ (సిటిజన్స్) ఓటర్ల ను శాలువా లతో సత్కరించి, తొలిసారి ఓటు హక్కు వినియోగించుకొనున్న యువ ఓటర్ల కు ఎపిక్ కార్డ్ లను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నా షూర్' పేరు తో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఫలితం గా సుమారు 20 వేల మంది యువ ఓటర్లు ఓటు హక్కు నమోదు చేసుకొని ఓటు హక్కు వినియోగించుకున్నారనీ, జిల్లా లో సీనియర్ సిటిజన్స్ 13 వేల వరకు ఉన్నారని వారు కూడా తమ ఓటు హక్కు ను వినియోగించుకోవడం జరిగిందని, పి.డబ్ల్యు డి ఓటర్లు 14 వేల వరకు ఉన్నారని, దరఖాస్తు చేసుకున్న 600 మంది వృద్దులు,పి.డబ్ల్యు డి ఓటర్ల కు ఇంటి వద్దనే ఓటు వేసేలా హోం ఓటింగ్ అవకాశం కల్పించామని, ఓట్ ఫర్ స్యూర్ అనే నినాదం ప్రజల్లోకి బలం గా వెళ్లిందని, తద్వారా ఓటింగ్ శాతం పెరిగిందని, పట్టణ,రూరల్ ప్రాంతాల్లో విపరీతం గా స్పందన లభించి గత అసెంబ్లీ ఎన్నికల్లో 78% వరకు పోలింగ్ నమోదు కావడం జరిగిందని, 362 మంది ట్రాన్స్ జెండర్ లు ఓటర్లు గా







ఉన్నారని, వరంగల్ (తూర్పు) నియోజక వర్గం లో ట్రాన్స్ జెండర్ లు ఎక్కువగా ఉన్నారని, ఇదే స్ఫూర్తి,ప్రేరణ తో ఇంట్లో ఉన్నవారు మాత్రమే కాకుండా,తమ చుట్టుపక్కల వారు, బంధువులను చైతన్య పరిచి ఓటింగ్ లో పాల్గొనేలా ప్రోత్సహించాలని, రానున్న ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, గత ఎన్నికల్లో అధికారులు సమన్వయం తో పనిచేశారని కితాబిచ్చిన కలెక్టర్ రానున్న ఎన్నికల్లో ఇదే తరహా స్ఫూర్తి ని కొనసాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ యంగ్ ఓటర్లు 30-40 సం.లపాటు తమ ఓటు ద్వారా సమర్ధవంతమైన నాయకులను ఎన్నుకుంటారని, కేవలం వారు మాత్రమే ఓటు వేయడమే కాకుండా సమాజం లో ఉన్న ప్రతి వ్యక్తి ఓటు వేసేలా తమవంతు బాధ్యత గా తీసుకొంటు,స్వేచ్ఛా యుత వాతావరణం లో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని కలెక్టర్ కోరారు.ఓటరు దినోత్సవం సందర్భం గా కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ అందించిన సందేశాన్ని ప్రదర్శించి, కార్యక్రమం లో పాల్గొన్న వారి చే ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు.ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి,గత ఎన్నికల్లో ఓటరు చైతన్యం పై విస్తృతం గా కార్యక్రమాలు చేపట్టిన అధికారులు,సిబ్బందికి కలెక్టర్, కమీషనర్, ఆడిషనల్ కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు జ్ఞాపిక ల ప్రధానోత్సవం జరిగింది.ఈ సందర్భం గా ఎం జీ ఎం కూడలి లో ఓటరు చైతన్యం పై విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన ఫ్లాష్ మాబ్ ఆకట్టుకుంది.అంతకు ముందు బల్దియా ప్రధాన కార్యాలయ అవరణ లో ఓటరు అవగాహన ర్యాలీ నీ బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎం జీ ఎం జంక్షన్ వరకు కొనసాగింది.ఇట్టి కార్యక్రమం లో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,డి ఈ ఓ వాసంతి,పరిశ్రమల శాఖ జీ ఎం నర్సింహ మూర్తి, జిల్లా సహకార అధికారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవ రావు, సంజీవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## ఓటు హక్కు ప్రాధన్యతపై అవగాహన ర్యాలీ

కాటారం, జనవరి 25, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి ఓటు హక్కు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ ఓటు అనేది ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఇచ్చిన ఒక ఆయుధం లాంటిదని ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు వేసి తమకు ఇష్టమైన నాయకుడిని ఎన్నుకోవచ్చునా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది భాస్కర్, వెంకన్న, లక్ష్మణ్, సతీష్, రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బాడీఫ్రీజర్ బాక్స్ బహుకరించిన విజయపాల్ రెడ్డి




నెల్లికుదురు ఆగస్టు 25 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని కాచికల్ గ్రామంలో తొర్రూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోలయన్స్ క్లబ్ అధ్యక్షులు కాచికల్ మాజీ సర్పంచ్ గంజి విజయ్ పాల్ రెడ్డి వసంత దంపతుల కుమారుడుకీర్తిశేషులు గంజి సందీప్ రెడ్డి జ్ఞాపకార్థండెడ్ బాడీ ఫ్రీజర్ ను కాచికల్ గ్రామానికి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో గురువారం బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డాక్టర్ కే దేవేందర్ రెడ్డి, తమ్మెరలక్ష్మీనరసింహారావు,డాక్టర్ శారద,టి వెంకటేశ్వర్లు పాల్గొని తమకు చాతనైన సహాయాన్ని లయన్స్ క్లబ్ ద్వారా అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాచికల్ సర్పంచ్ గుగులోతు శ్రీనివాస్,ఉప సర్పంచ్ గట్టు శ్రీనివాస్,లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పెరుమాడ్ల రమేష్,కోశాధికారి తాటికొండ శ్రీనివాస్,నాయకులు ఇట్టే దేవేందర్ రెడ్డి,సారంపల్లి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధం



పరకాల, జనవరి 25,: ఓటు హక్కు వజ్రాయుధం అని రామన్న గూడెం తండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రామన్న గూడెం తండా పాఠశాల ఆవరణలో గ్రామస్తులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం ఓటు అని ప్రతీ ఓటరు ఓటు హక్కు విధిగా వినియోగించుకుని ప్రజాస్వామ్య బలోపేతం కి కృషి చేయాలని అన్నారు. ప్రలోభాలకు లొంగి ఓటు అమ్ముకోవద్దు అని అన్నారు. ఓటరు దినోత్సవ ప్రాముఖ్యత తెలిపారు. గ్రామ కార్యదర్శి నవీన్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం లో సర్పంచ్ బీక్యా నాయక్, కుసుమ వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు బానోతు రాజేందర్ నాయక్, చందు నాయక్, వినోద్, వీరు , రాజయ్య లు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం

హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 25, మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ లో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఓటు, ఓటు ప్రాముఖ్యత ను తెలిపే వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ప్రతి ఎన్నికల్లో తాము తప్ప కుండా ఓటు వేస్తామని విద్యార్థులు, అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లా డుతూ ఓటు అనేది ఎంతో ప్రాముఖ్యమైనదని తెలిపారు. ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో తప్పకుండా ఓటు వేయాలన్నారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెం చేందుకు ప్రతి ఒక్కరుఎ కృషి చేయాలన్నారు. ఓటు లేని వారు , 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులతో సహా ప్రతి ఒక్కరూ ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు నమోదుకు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరగాలన్నారు. గత శాసన సభ ఎన్నికల్లో అధికారులు సమన్వ యంతో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో కీలకంగా పని చేశారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కూడా అదేవిధంగా సమన్వయం తో విజయ వంతానికి కృషి చేయాలన్నారు. గత శాసన సభ ఎన్నికల్లో జిల్లాలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఓటింగ్ శాతం తగ్గిందని పేర్కొన్నారు. ఓటింగ్ శాతం తగ్గడం నిరాశ కలిగించే విషయమమని చెప్పారు. ఏయే పోలింగ్ కేంద్రాల్లో ఎందుకుపోలింగ్ శాతం తగ్గిందనే కారణాలను విశ్లేషిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా ఓటరు కార్డు తో ఆధార్ కార్డును అనుసంధానం చేసే ప్రక్రియ 65 శాతం పూర్త



య్యిందన్నారు. జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ విలువైన ఓటు హక్కును కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతగా ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు.అదనపు కలెక్టర్ మహేందర్ జీ మాట్లాడుతూ ఓటు హక్కును కలిగిన ప్రతి ఒక్కరు గర్వపడే విషయమని , ప్రజాస్వామ్యానికి ఓటు అనేది వెన్నెముక అని తెలిపారు.అనంతరం స్వీప్ కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన వాల్ పెయింటింగ్ పోటీల్లో పలువురు విద్యార్థులువేసిన చిత్రాలలో ఉత్తమంగా నిలిచిన చిత్రాలకు బహుమతులు అందచే శారు. సినియర్ ఓటర్లను శాలువలతో ఘనంగాసన్మానించారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని సిగ్నేచర్ క్యాంపెయిన్ ను నిర్వహించగా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు , వి ద్యార్థులు తదితరులు సంతకాలు చేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఆర్ఓ వైవి గణేష్, ఆర్డిఓ రమేష్, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, డి ఈఓ అబ్దుల్ హై ఇతర అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కుట్టుమిషన్‌ల తరలింపును

# అడ్డుకున్న మహిళలు



గణపురం జనవరి25 మేజర్ న్యూస్ సూర్య: మహిళా సంఘాల సభ్యులకు అందించేందుకు మండలంలోని చెల్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ని కుట్టు మిషన్ లను జిల్లా కేంద్రానికి తరలించేందుకు గురువారం కమ్యూనిటీ సెంటర్ సిసి శకుంతల రాగా గ్రామానికి చెందిన మహిళా సంఘం సభ్యులు మహిళలు గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీ పరిధిలోని 45 మంది మహిళా సంఘాల సభ్యులను లబ్ధిదారులను ఎంపిక చేస్తూ పంపిణీ చేసేందుకు కుట్టుమిషన్లను గ్రామపంచాయతీ కార్యాలయానికి తెచ్చారు. ఈ క్రమంలో రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం వాయిదా పడింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇటీవల నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా చెల్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరు కాగా కుట్టు మిషన్ ల పంపిణీ విషయాన్ని అధికారులు ఎమ్మెల్యే జీఎస్ఆర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే జీఎస్ఆర్ కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేసేందుకు వీలుగా చెల్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉన్న కుట్టుమిషన్లను తరలించేందుకు సిసి శకుంతల వచ్చారు.స్థానికంగానే లబ్ధిదారులకు కుట్టు మిషన్లను అందించాలని మహిళలు,స్థానిక నాయకులు అభ్యర్థించగా అధికారుల ఆదేశంతోనే జిల్లా కేంద్రానికి తరలిస్తున్నామని సీసీ తెలిపారు.లోపలికి వెళ్లి చూడగా మొత్తం 45 కుట్టుమిషన్ లకు గాను 38 కుట్టు మిషన్ లు మాత్రమే ఉండటంతో మిగతా ఏడు కుట్టు మిషన్లు ఎక్కడికి వెళ్లాయని మహిళలు సిసి శకుంతలను ప్రశ్నించారు. గ్రామంలోని కొంతమంది మహిళల ఇండ్లలో కుట్టుమిషన్లు ఉన్నాయని వాటిని మేము చూపిస్తామంటూ మహిళలు తెలిపారు.గతంలో లబ్ధిదారులను ఎంపిక చేసిన వాటిలో మార్పులు జరిగినట్లు మహిళలు అనుమానిస్తున్నారు.జిల్లా కేంద్రంలో పంపిణీ చేసినా గతంలో ప్రకటించిన లబ్ధిదారుల జాబితా ప్రకారం అందించాలని మహిళలు వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా సంఘాల సభ్యులు బూర మాధవి,వేముల వసంత, బెజ్జంకి భవానీ,కొడిపాక ప్రత్యూష, హసీనా, క్యాతం కృష్ణవేణి, దారకొండ స్వప్న,ఎన్ శ్రీలత,సీపె శారధ,గ్రామస్తులు కోల రవీందర్, అల్లూరి శ్రీనివాస్,పొన్నం రమేష్, పొనగంటి సతీష్ మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఓటుహక్కు పొందుతూ ప్రజలు చైతన్యవంతులు కావాలి

### ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### తహసిల్దార్ ఇమ్మానియేల్




బయ్యారం జనవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందుతూ ప్రజలు చైతన్యవంతులు కావాలని ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని గురువారం బయ్యారం మండల కేంద్రంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తహసీల్దార్ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీని గ్రామపంచాయతీ క్రీడ మైదానం, వరకు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం పరుచుకోవాలని 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే మండల అధికారులు మరియు విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి మానవహారంగా నిలిచి ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రవి, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శుల, ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు,గ్రామ కారోబార్ లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ టికెట్ ఎస్సీ మాదిగలకు ఇవ్వాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి



కాటారం, జనవరి 25, మేజర్ సూర్య న్యూస్: పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో అత్యధిక సంఖ్యలో మొదటి స్థానంలో ఉన్న ఎస్సీ మాదిగలకు పార్లమెంట్ టికెట్ కేటాయించాలని అన్ని పార్టీలకు తాము అభ్యర్థిస్తున్నామని కాటారం మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంటుగా అవతరించిన నాటి నుంచి పెద్దపల్లి స్థానానికి కేవలం ఒకసారి మాత్రమే మాదిగలకు కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా పరంగా అధికంగా ఉన్న మాదిగలతో రాబోయే ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి స్థానాన్ని మాదిగలకు కేటాయించే వరకు ఏదో ఒక రూపంలో అన్ని పార్టీలపై ఒత్తిడి పెంచుతామని స్పష్టం చేశారు. గత ఎన్నికలలో ఎస్సీ మాల, నేతకాని కులాలకు అన్ని పార్టీలు ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు

## మండల స్థాయి

# చెకుముకి పరీక్ష

మరిపెడ, జనవరి 25,మేజర్ న్యూస్(సూర్య):ఈ నెల 27వ తేదీన మరిపెడ మండల స్థాయి పాఠశాలల విద్యార్థులకు చెకుముకి పరీక్ష జరుగనున్నట్లు నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మరిపెడ మండల పరిధిలోని కేజీవీబీ,టీఎస్ఎంఎస్, జడ్పీహెచ్ఎస్, అన్ని ప్రైవేట్ హై స్కూల్, ఎయిడెడ్ హై స్కూల్ యాజమాన్యాలకు తెలియజేస్తూ ప్రకటన విడుదల చేశారు. 27 శనివారం ఉదయం 11 గంటలకు కనకదుర్గ ఫంక్షన్ హాల్, బస్టాండ్ దగ్గర, మరిపెడ బంగ్లా నందు జనవిజ్ఞాన వేదిక వారు నిర్వ హించే మండల లెవల్ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు విద్యార్థులు సమయానికి హాజరై విజయవంతం చేయా లని, విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచిని పెంచుకోవాలని విజ్ఞాన శాస్త్రం అభివృద్ధికి కృషి చేయాలని ఎంఈవో బి.పూ ల్చంద్, మండల నోడల్ అధికారి అనితా దేవి , సీతారాం పురం స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎం. రామచంద్రు, మరిపెడ మ ండల జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు బయగాని రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి ఊరుకొండ శ్రీనివాస్, చెకుముకి కన్వీనర్ సుభాన్ తెలియజేశారు. వివరాలకు రామ్మోహన్ 944128 9274, సుభాన్ 970460 3065 నంబర్లను సంప్రదించాలన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న గంగుల కమలాకర్



మహాదేవపూర్. జనవరి 25. మేజర్ న్యూస్ సూర్య: పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారిని కరీంనగర్ ఎం ఎల్ ఏ గంగుల కమలాకర్ దర్శించుకున్నారు. ఆయన ఆలయంగోపురం వద్దకు రాగానే ఆలయ అర్చకులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. ఆలయంలో స్వామివారి కి ప్రత్యేక అభిషేకం పూజలు చేశారు, అనంతరం అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలతో ఆశీర్వదించి స్వామివారి తీర్థం ప్రసాదాలు అందజేశారు.

# మిర్చి కొనుగోళ్లపై మరో మారు చర్చలు జరుపుతాం

## మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు



కేసముద్రం,జనవరి 25, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం జాతీయ వ్యవసాయ మార్కెట్లో మిర్చి కొనుగోల్లు ప్రారంభించాలని,వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు గురువారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో రైతు సంఘం నాయకులు, వ్యాపారస్తులతో నిర్వహించిన చర్చలు విఫలమయ్యాయి. వివరాలలోకి వెళితే... వ్యవసాయ మార్కెట్లో మిర్చి కొనుగోలు చేపెట్టాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం నాయకులు మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావుకు ఇటీవల వినతి పత్రం అందజేసిన నేపథ్యంలో ఆయన గురువారం మార్కెట్ కార్యాలయంలో రైతు సంఘం నాయకులు, వ్యాపారస్తులతో చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు వ్యాపారస్తులు మిర్చి రైతుల నుండి వసూలు చేస్తున్న రెండు శాతం కమిషన్ ను నిలిపివేయాలని,గన్ని సంచి డబ్బులు సైతం రైతుకు అందజేయాలని,మిర్చి తూకంలో 100 గ్రాముల తో సహా లెక్క కట్టి రైతుకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.చర్చలో పాల్గొన్న పలువురు వ్యాపారస్తులు రైతు సంఘం నాయకులు చేసిన డిమాండ్లను అంగీకరించకపోవడంతో కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో మిర్చి కొనుగోళ్ల ప్రారంభం ప్రశ్నార్థకంగా మారింది. ఈ సందర్భంగా మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు మాట్లాడుతూ.. త్వరలో వ్యాపారస్తులు, రైతు సంఘం నాయకులతో మరోమారు చర్చలు జరిపి మార్కెట్లో మిర్చి కొనుగోల్లు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.మార్కెట్ బైలా లోని నిబంధనలకు వ్యతిరేకంగా మిల్లుల వద్ద, దుకాణాల వద్ద మిర్చి కొనుగోలు చేసిన వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు తెలిపారు.ఈ చర్చల్లో పాల్గొన్న వారిలో రైతు సంఘం నాయకులు బొబ్బల యాకుబ్ రెడ్డి, అభ్యుదయ రైతు సంఘం అధ్యక్షులు పోలేపల్లి చెన్నారెడ్డి ,అభ్యుదయ రైతు సంఘం కార్యదర్శి చాగంటి శ్రీనివాస్, డైరెక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి ,జై కిసాన్ రైతు సంఘం నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి,గంట దామోదర్ రెడ్డి జిల్లా రైతు సంఘం నాయకులు మార్తినేని పాపారావు , వ్యాపారస్తులు కేసముద్రం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ తోకల శ్రీనివాస్ రెడ్డి, చిదురాల వసంతరావు,శ్రీరామ్ కిరణ్, బాబ్జి,సందీప్,సట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మిర్చి రైతులను దోచుకుంటున్న వ్యాపారులు
### రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న వైనం
### వ్యాపారుల ఇష్టానుసారం కమిషన్ కట్

కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో మిర్చి కొనుగోల్లు ప్రారంభం కాకపోవడంతో కొంతమంది వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి తమ ట్రేడింగ్ కంపెనీలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న దుకాణాల వద్ద రైతుల నుండి తక్కువ ధరకే మిర్చిని కొనుగోలు చేస్తూ యథేచ్ఛగా మిర్చి రైతులను దోచుకుంటు న్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైతులు తమ కుటుంబ అవసరాలు, పంటకు పెట్టుబడి కోసం చేసిన అప్పులు చెల్లించేందుకు మిర్చి విక్రయించేందుకు కేసముద్రం తీసుకవస్తే ఇదే అదనుగా భావిస్తున్న వ్యాపారులు మిర్చి పంటను అడ్డికి పావు షేరు అన్న చందంగా తక్కువ ధరకే కొనుగోలు చేస్తూ, తమకు ఇష్టం వచ్చినంత శాతం కమిషన్ కట్ చేస్తూ డబ్బులు చెల్లిస్తున్నారని, ఇదేమిటని రైతులు ప్రశ్నిస్తే నీకు ఇష్టం ఉంటే అమ్ము... లేకపోతే లేదని అంటున్నారని,సిండికేట్ గా మారిన వ్యాపారులు తమ ఇష్టానుసారం ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతన్నలను దోచుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో మిర్చి కొనుగోల్లు ప్రారంభించాలని, గన్ని సంచులు,కమిషన్ పేరుతో వ్యాపారులు రైతులను దోచుకోకుండా కాపాడాలని కోరుతున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్




దేవరుప్పుల జనవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో గురువారం కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో రాష్ట్రస్థాయి బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశానికి పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గం ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలంలోని వివిధ గ్రామాల నుండి బూత్ లేవల్ ఏజెంట్లు మండల ముఖ్య నాయకులు తరలి వెళ్లే బస్సు ను పార్టీ నాయకుల తో కలిసి కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి ప్రారంభించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను సమన్వయం పరిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన ప్రతి నాయకుడు కార్యకర్త అదే సంకల్పంతో పార్లమెంట్ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ గెలిపే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేయనున్న ఈ బహిరంగ సభకు తరలి వస్తున్న ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడిని ఆయన అభినందించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ మండల పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు వెళ్లారు.

# రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

గార్ల జనవరి 25 మేజర్ న్యూస్ ( సూర్య ): జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్ లో తహసీల్దార్ స్వాతి బిందు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వివిధ పాఠశాలల విద్యార్థులు పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి ఓటర్ల దినోత్సవ ప్రజలకు అవగాహన కల్పించారు. తహశీల్దార్ స్వాతి బిందు మాట్లాడుతూ ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం పరుచుకోవాలని 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సుధాకర్ ఎంపీడీవో రవీందర్రావు ఎస్ ఐ జీనత్ కుమార్ ఆర్ఐ లు రామ క్రిష్ణ స్వప్న ఎంపీఓ రజిని కళాశాల ప్రిన్సిపల్ గోవిందరావు అధ్యాపక సిబ్బంది ఎఓ రామారావు అంగన్వాడి సిబ్బంది విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రతిభకు పరీక్షగా చెకుముకి పోటీలుసద్వినియోగం చేసుకోవాలి

### మండల శాఖ ప్రధానకార్యదర్శి యాకన్న
### జన విజ్ఞాన వేదికగా సైన్స్ టాలెంట్ టెస్ట్

నెల్లికుదురు జనవరి 25మేజర్ న్యూస్(సూర్య) ప్రతిభకు పరీక్షగా జరిగేచెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను ప్రతివిద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని జనవిజ్ఞాన వేదిక మండలశాఖఅధ్యక్షులు లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి దేశెట్టి యాకన్న అన్నారు.గురువారంమండల కేంద్రంలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో జనవరి 27నజన విజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షులు



లింగమూర్తి,ప్రధాన కార్యదర్శిదేశెట్టియాకన్న ప్రతి భగల విద్యార్థుల కొరకు చెకుముఖి సైన్స్ టాలెం ట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల లోపాల్గొని వారి ప్రతిభను చాటాలని,అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, యాజమాన్యాలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలనిఅన్నారు.